ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 42 | సోమవారం 10-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?

- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50% సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియా ణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హోంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్‌కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు. ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీ య, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు.

> బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి.
> - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# కులగణన సర్వే నివేదిక ఓ చిత్తుకాగితం

## కాంగ్రెస్ ప్రభుత్వం రీసర్వే చేయాలి

### బీసీలకు జరిగే మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం: కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులగణన సర్వే నివేదిక ఓ చిత్తుకాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు సాధన, ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెప్పొద్దని.. రీ సర్వే కు ఆదేశించాలని డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు పార్టీపరంగా బీసీలకు 42% ఇస్తామనడం తగదన్నారు. కులగణన తప్పుల తడక అని, కాంగ్రెస్ దుర్మార్గ వైఖరిని బీసీ బిడ్డలు ఒప్పుకోవడం లేదన్నారు. కులగణన నివేదికపై బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తంచేస్తున్నా.. ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. కులగణనలో ఐదున్నరశాతం జనాభాను తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చిత్రీకరించారని ఆరోపించారు. జనాభాను తగ్గించడంపై సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెసను వదిలిపెట్టేది లేదని.. బీసీలకు ఆపార్టీ చేస్తున్న మోసాన్ని వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకువెళ్తామని కేటీఆర్ చెప్పారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్

## పరోక్ష మద్దతు: మహేశ్ గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** లోక్‌సభ ఎన్నికల మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీకి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. పోటీ చేయడానికి బీఆర్ఎసకు అభ్యర్థులు కరువయ్యారని, దీంతో ఈ మేరకు ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందన్నారు. ఎలాంటి ఆధారం చూపకుండా బీసీ కులగణన తప్పుల తడకంటూ కేటీఆర్ ఎలా మాట్లాడతారని ఆదివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు.

# మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ రాజీనామా

- రాష్ట్రంలో రెండేళ్లుగా జాతుల మధ్య సంఘర్షణ
- హింసను బీరెన్ స్వయంగా ప్రేరేపించారంటూ
- తాజాగా ఓ ఆడియో విడుదల.. సుప్రీం విచారణ
- సర్కారుపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన కాంగ్రెస్
- అసెంబ్లీ స్పీకర్‌తోనూ బీరెన్‌కు పొసగని వైనం - బీజేపీలో 12 మంది ఎమ్మెల్యేల వ్యతిరేకత



**ఇంఫాల్, ఫిబ్రవరి 9:** మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణలను ఆయన ప్రేరేపించినట్లు లీకైన ఆడియోలోని గొంతుకు ఆయన గొంతుకు 93% సారూప్యత ఉందని ట్రూత్ ల్యాబ్స్ నివేదిక ఇచ్చింది. ఆడియో లీక్ అంశంపై కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా విచారణ జరుగుతోంది. మరోవైపు బీరెన్‌పై అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ సిద్ధమైంది. సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. 12 మంది సొంత ఎమ్మెల్యేలే ఆయనకు వ్యతిరేకంగా ఉండడంతో పాటు మరో ఆరుగురు కూడా ఆయనపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అలాగే ఆయనకు, స్పీకర్‌కు పడటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో బీరెన్‌సింగ్.. బీజేపీ సీనియర్ నాయకులను కలిసిన తర్వాత ఆదివారం తన రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించారు. అయితే, తదుపరి ఏర్పాట్లు జరిగేదాకా సీఎంగా కొనసాగాలని బీరెన్‌సింగ్‌ను గవర్నర్ కోరారు.

### రెండేళ్లుగా అల్లర్లు

మణిపూర్‌లో రెండేళ్లుగా మైతేయి కుకీల మధ్య హింస చెలరేగుతూనే ఉంది. అందులో వందలాది మంది మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అయితే అల్లర్లలో మైతేయిలను బీరెన్ సింగ్ ప్రేరేపిస్తున్నట్లు డిసెంబరులో ఓ ఆడియో లీకయింది. అందులో.. "ప్రభుత్వ కార్యాలయ్యాల్లోని ఆయుధాలను లూటీ చేసేందుకు మైతేయిలకు అవకాశమివ్వండి" అని ఆయన ఆదేశించినట్లు ఉంది. ఆ ఆడియోలోని గొంతుకు బీరెన్ సింగ్ గొంతుకు 93% సారూప్యత ఉన్నట్లు హైదరాబాద్‌లోని ట్రూత్ ల్యాబ్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను సుప్రీం కోర్టును సమర్పించి, బీరెన్‌పై తగు చర్యలు తీసుకోవాలని కుకీ సంస్థ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోరారు. అయితే కేంద్రం, మణిపూర్ సర్కార్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసును మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన పేర్కొనగా దీనిపై తదుపరి విచారణలో నిర్ణయం తీసుకుంటాని సుప్రీం తెలిపింది. ఈ ఆడియోపై కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.రాజీనామా ముందు బీరెన్ సింగ్ కేంద్ర మంత్రి అమిత్ షాను కలిశారు. ఆదివారం ఉదయం ఢిల్లీకి వెళ్లి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, షాలతో భేటీ అయ్యారు. సాయంత్రం ఇంఫాల్‌కు వచ్చి రాజ్ భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు తన రాజీనామా లేఖ సమర్పించారు.ం

దశదిన కర్మ



స్వస్తిశ్రీ క్రోధినామ సం॥ర మాఘ శు॥పంచమి తేది: 03-02-2025 సోమవారం రోజున ఉదయం 11:30 గంటలకు మా తల్లి గారైన శ్రీమతి అరూరి వెంకటమ్మ గారు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేది:12-02-2025 బుధవారం రోజున

పెద్దకర్మ, పుణ్యావాచనం,ఆశీర్వచనము జరుపబడునని తెలియపరుచుచున్నాము.

కావున తామంతా విచ్చేసి మా తల్లి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

కార్యస్థలం:
మా స్వగృహం , గ్రా॥ ఉప్పుగల్, మం॥ జఫర్‌ఘడ్, జనగాం జిల్లా.
సహపంక్తి భోజనం: మధ్యాహ్నం గం॥1-30 ని॥ల నుండి.

శోకతప్త హృదయాలతో
అరూరి రమేష్, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,
మరియు కుటుంబ సభ్యులు

# ప్రతినోటా చిరుమల్ల జాతరే..

-అంచనాలకు మించి జాతరకు హాజరు కానున్న భక్త జనం

ఇంత వరకు ఆర్ధిక సహాయం పై ప్రకటన చేయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు





తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్

చరిత్ర కలిగిన చిరుమల్ల జాతరకు భాగస్వామ్యం కాకుండా శషబిషలు పడుతున్న ఆదివాసి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు .ఇంత వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళని కోయ జాతి ప్రజాప్రతినిధులు. ఓటు బ్యాంకుకు అతీతంగా జాతి పండుగను బలోపేతానికి ముందుకు రావాలని పిలుపునిస్తున్న ఆధార్ సొసైటీ ఏఈడబ్ల్యూ సి ఏ ,ఆదివాసీ విద్యా ఉద్యోగ, మహిళా శక్తి, ఉన్నత విరామ ఉద్యోగులు, విద్యార్థులు చిరుమళ్ల మతలబు సమస్త ఆదివాసి తెగలకే పరిమితం కాదు, అడవుల్లో ఆదివాసేతర సబ్బండ జాతులకు కనెక్ట్ అవుతోంది,అనోట ఈనోట ఏనోట విన్న చిరుమళ్ల జాతర సంబురాలు, సమ్మక్క పగిడిద్దరాజుల లగ్గం విషేశాలు సర్వత్రా వినపడుతున్నాయి. అంచనాలకు మించి జాతర జనసంద్రం అవుతుంది అనే అంచనాలతో జాతర నిర్వహణ కమిటీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది.జాతరను విజయవంతం చెయ్యడం కోసం సర్వం సకలం తల్లుల కోసం పూర్తి సమయం జాతర కమిటీ తో పాటు ఆదార్ సొసైటీ అదివాసీ మహిళా శక్తి శ్రేణులు, ఆదివాసీ విద్యా ఉద్యోగ,విరామ ఉన్నత స్థాయి అధికారులు పనిచేస్తున్నారు. క్షణక్షణం అనుక్షణం సమ్మక్క సారలమ్మ జాతర పనుల పర్యవేక్షణలో కోయ పుణ్యం ధర్మ ప్రచారక్, అదివాసీ 9 తెగల సమన్వయకర్త , ఆదివాసి అస్తిత్వ మనుగడ కోసం సంస్కృతి పునర్జీవనమే అనే లక్ష్యం తో పాటు,జాతి ఐక్యత కోసం ఆదివాసీ ధార్మిక ప్రచారాన్ని ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు పోతున్న చుంచు రామకృష్ణ ఈ జాతరను ఏటి కేటా భలోపేతం చేయడంలో ప్రధాన రోల్ గా నిలుస్తున్నారు.








# 'స్థానిక' ఎన్నికలపై బీసీల నజర్..

- గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల హవా
- ఈసారి ఎన్నికల్లో బీసీ చైతన్యంపై ఆసక్తి
- కలిసిరానున్న బీసీ రిజర్వేషన్లు
- జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో 44 మంది బీసీ అభ్యర్థుల గెలుపు



**సిరిసిల్ల :** కుల గణనలో బీసీ జనాభా లెక్కలు తేలడంతో రిజర్వేషన్ల అమలుపై చర్చ కొనసాగుతోంది. స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలుచేయాలని లేదా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ పెరుగుతోంది. రిజర్వేషన్ల ప్రక్రియ ఏలా ఉన్నా బీసీల్లో చైతన్యం, ఎన్నికల్లో పట్టు సాధించాలనే దృష్టి మాత్రం మొదలైంది. 2019లో జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లోనూ బీసీలు పోటీపడి ఉన్నత సామాజిక వర్గాల పెద్దలపై గెలుపొందారు. ఈక్రమంలో ప్రస్తుతం సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికల ఏర్పాట్లు అధికార యంత్రాంగం చేస్తుండడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ నాయకులు రాబోయే రిజర్వేషన్లను అందిపుచ్చుకోవడంతో పాటు జనరల్ స్థానాల్లోనూ సత్తా చాటాలని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల కోటాను చట్టబద్ధంగా పెంచేందుకు చిక్కుముడులు ఉండడంతో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈసారి బీసీలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనే ఆశలు మాత్రం పెరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఐదు గ్రామ పంచాయతీలతో కలిపి ప్రస్తుతం 260 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, 252 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 56 స్థానాలు, ఎస్సీలకు 51, ఎస్టీలకు 30, జనరల్ స్థానాలు 115 రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లో 24 మంది బీసీలు గెలుపొందారు. 252 స్థానాల్లో బీసీ రిజర్వేషన్లు కలుపుకొని 80 మంది బీసీలు గెలుపొందారు. ప్రస్తుతం జిల్లాలోని 260 గ్రామపంచాయతీల్లో మొదటి విడతలో 137 సర్పంచ్‌లు, 1888 వార్డులు, రెండవ విడతలో 123 సర్పంచ్‌లు, 1080 వార్డులకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఓటరు జాబితాలు, బ్యాలెట్ పేపర్లు, బాక్సులు సిద్ధం చేశారు.

**జడ్పీటీసీ, ఎంపీటీసీల్లోనూ..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో కూడా జనరల్ స్థానాల్లో బీసీల హవా కొనసాగింది. 12 జడ్పీటీసీ స్థానాల్లో ఆరు జనరల్ స్థానాలు, బీసీలు రెండు, ఎస్సీలు మూడు, ఎస్టీలు ఒకటి రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లోనే ముగ్గురు గెలుపొందారు. రిజర్వేషన్‌తో కలిపి ఐదుగురు బీసీలు గెలుపొందారు. 123 ఎంపీటీసీ స్థానాల్లో జనరల్ స్థానాలు 64, బీసీలకు 25, ఎస్టీలకు 6, ఎస్సీలకు 28 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లో 17 బీసీ అభ్యర్థులు గెలుపొందారు. రిజర్వేషన్‌తో కలుపుకొని 42 ఎంపీటీసీ స్థానాల్లో మెజార్టీగా ఉన్నారు. ఈసారి జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలు పెరగలేదు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అధికార యంత్రాంగం చురుకుగా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. ఇప్పటికే జడ్పీటీసీ, ఎంపీటీసీ సంబంధించిన ఏర్పాట్లు చేయడంతో పాటు సర్పంచ్ ఎన్నికలకంటే ముందు పరిషత్ ఎన్నికలు వస్తాయని తెలుస్తోంది.

**బీసీ రిజర్వేషన్లతో అవకాశాలు..**

బీసీల జనాభా ఎక్కువగా ఉన్నా రాజకీయంగా వెనకబడుతున్న నేపథ్యంలో 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు తొలిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చారు. బీసీ రిజర్వేషన్లతో రాజకీయ చైతన్యంగా నాయకుల ఎదుగుదలకు తోడ్పడింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో 20శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించారు. ఆ తరువాత బీసీ సంఘాలు రిజర్వేషన్ల పెంపుకోసం పోరాటాలు చేయడంతో 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బీసీల రిజర్వేషన్ 34 శాతానికి తెచ్చారు. సుప్రీం కోర్టు రిజర్వేషన్లు మొత్తం 50 శాతం దాట కూడదని పరిమితి విధించడంతో 2019లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లను 22 శాతానికి కుదించి ఎన్నికలు నిర్వహించింది. బీసీలకు అన్యాయం జరిగినా జనరల్ స్థానాల్లో సత్తా చాటారు. ఈక్రమంలో శాసనసభ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. ఈ మేరకు కులగణన నిర్వహించింది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు లెక్క తేలిపోతే ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ముందుకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల్లో బీసీ అభ్యర్థులకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

# విద్యుత్ స్తంభాలకు జియోట్యాగింగ్

- ఇక సులువుగా సమస్యల గుర్తింపు
- 11 కేవీ, 33కేవీ స్తంభాలకు నలుపు, పసుపు రంగులతో నంబర్లు
- ఇప్పటికే సగానికిపైగా పూర్తయిన ప్రక్రియ



**జగిత్యాల, ఫిబ్రవరి 9:** విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జిల్లాలోని విద్యుత్ స్తంభాలకు నంబర్లు వేసి జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇది వరకు ఒక లైన్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే దాని పరిధిలోని మిగతా లైన్ల సరఫరా కూడా నిలిపి వేసేవారు. ప్రస్తుతం జియో ట్యాగింగ్ ప్రక్రియ పూర్తయితే విద్యుత్ సమస్య ఉన్న ఒక్క లైన్‌కు మాత్రమే సరఫరా నిలిపివేసి మరమ్మతు చేపట్టవచ్చు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న 32 వేల విద్యుత్ స్తంభాలకు ప్రత్యేక రంగులతో నంబర్లు వేస్తున్నారు. 33 కేవీ స్తంభానికి పసుపు రంగుతో నంబర్లు ఇస్తున్నారు. 11 కేవీ స్తంబానికి నలుపు రంగుతో ప్రత్యేక నంబర్లను కేటాయిస్తున్నారు. తర్వాత జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేస్తారు. దీంతో విద్యుత్ లైన్లలో ఎక్కడ సమస్య తలెత్తినా ఆ ప్రాంతాన్ని సులువుగా గుర్తించి పరిష్కరిస్తారు. విద్యుత్ స్తంభానికి ట్రాన్స్‌ఫార్మర్ ఎంత దూరంలో ఉందో తెలుసుకునేలా నంబర్ల ప్రక్రియను పకడ్బందీగా వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జియో ట్యాగింగ్‌కు జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో ఇందుకు అవసరమైన పరికరాలను సమకూర్చనున్నారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్‌లలో సమాచారం వస్తుంది. దీంతో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే సంబంధిత అధికారుల సెల్‌ఫోన్‌కు మెస్సేజ్ వస్తుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రస్తుతం విద్యుత్ స్తంభాలకు నంబర్ల ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రక్రియను మరింత వేగవంతం చేసి నెలాఖరులోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.

# నేత్రపర్వంగా ఎదుర్కోలు మహోత్సవం

ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

ఉదయం సింహవాహనం.. రాత్రి అశ్వవాహనంపై ఊరేగింపు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 9:** యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి విశేష ఘట్టమైన ఎదుర్కోళ్ల మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. సాయంత్రం వేద పారాయణాలు, హవనం చేపట్టి స్వామి అమ్మవారిని బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించారు. వేద మంత్ర పఠనాలు, మంగళ వాయిద్యాల నడుమ అశ్వవాహనంపై నృసింహుడు, ముత్యాల పల్లకిలో లక్ష్మీఅమ్మవారిని ఆలయ కల్యాణమండపానికి ఊరేగింపుగా చేర్చి ఎదుర్కోలు మహోత్సవం సంప్రదాయరీతిలో నిర్వహించారు. అర్చక, అధికార బృందం ఆధ్మాత్మిక వాదసంవాదాల నడుమ ఎదుర్కోలు మహోత్సవం అత్యంత ఆహ్లాదకరంగా సాగింది. లోక కల్యాణం.. విశ్వశాంతి కోసం జగద్రక్షకులైన లక్ష్మీనరసింహుల తిరుకల్యాణోత్సవాన్ని సోమవారం రాత్రి తులా లఘ్న సుమూహుర్తంలో జరపడానికి వేద పండితులు ముహూర్తం నిర్ణయం జరిపారు. స్వామివారిని యోగానంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహ వాహనంపై ఉదయం తిరువీధుల్లో ఊరేగించారు. వేకువజాముననే స్వయంభువులను కొలుస్తూ నిత్యారాధనలు, ఆలయ మండపంలో దివ్య ప్రబంధ పారాయణాలు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలు, క్షేత్రమహాత్య పఠనాలను రుత్వికులు, అర్చకులు చేపట్టారు. యాగశాలలో పంచసూక్తాలు, మూల మంత్రాలతో హోమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దివ్యమనోహరంగా యోగనంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహవాహనంపై అధిష్టింపజేసి తిరువీధులలో ఊరేగింపు నిర్వహించారు. అలంకార సేవకు దేవస్థాన కల్యాణ మండపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవ పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లంథిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు భట్టర్ సురేంద్రాచార్యులు, పాతగుట్ట ముఖ్య అర్చకులు కొడకండ్ల మాధవాచార్యులు, అర్చకబృందం, రుత్వికులు నిర్వహించగా వేడుకల్లో ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని వివిధ అలంకారసేవల్లో అలంకరించి తిరువీధి సేవలు నిర్వహించడం ఆలయ సంప్రదాయం. సింహ వాహనంపై యోగనందుడిగా ఊరేగించే వేడుక అత్యం ముక్తి ప్రదమని పురాణాలు చెబుతున్నాయని, సింహము శౌర్యమునకు, సహనమునకు ప్రతీకని ఈ రెండు లక్షణాలు కలిగిన తత్వమే సింహ వాహన విశిష్టత. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. ఆశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియ నియామకుడు. పరమాత్మను ఆశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలుపుతోంది. స్వామి ఆశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి రూపంలో దర్శనమిస్తాడు. తన నామ సంకీ ర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నారు. ఆశ్వం సర్వ లక్షణ లక్షితమూ నాలుగు వేదాలకు ప్రతీకమై సత్త్వగుణానికి సంకేతమై తెలుపు వర్ణం కలిగి ఉండి స్వామి అమ్మవారికి ప్రీతిని కలిగించి ప్రధాన భూమికను పోషించడమే ఆశ్వ వాహన విశిష్టతని దేవస్థాన ప్రధా నార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు వివరించారు. బ్రహ్మో త్సవాల్లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సోమ వారం ఉదయం స్వామివారికి తిరుమంజనాలు, అలంకార సేవల్లో శ్రీరామావతారంలో హనుమంత వాహన సేవ, రాత్రి గజవాహన సేవలోస్వామి, అమ్మవార్ల తిరుకల్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం
- ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీ లు అమలు చేసినం
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





**తొలి సమయం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9:** ములుగు జిల్లా గోవిందారావుపేట మండల కేంద్రంలోని **PSR** గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని నాయకుల కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసినం 2ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా **BC** కమీషన్ ఏర్పాటు కులగణన చేపట్టినం రైతు కమీషన్ ఏర్పాటు విద్యా కమీషన్ ఏర్పాటు వైశ్య కార్పొరేషన్ రైతు కూలీలకు రైతు భరోసా సన్న వడ్లకు 500 బోనస్ సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము. గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాము.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.

ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము.ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం.. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం.%=శిఖీ=% పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము అని ఇలా అనేక పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకుపోవాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోనస్ బోగస్... రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**హామీలు అమలు చేయకపోతే స్థానిక ఎన్నికల్లో రైతులు గ్రామాల్లో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం**

**కాంగ్రేస్ సర్కారుపై బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్**

**తొలి సమయం వరంగల్ ప్రత్యేక ప్రతినిధి పొనగంటి స్వామి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనపై ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని 50% మందికి కూడా పూర్తి చేయలేదు.2లక్షల పైన రుణం ఉన్న రైతులు మిగతా డబ్బులు బ్యాంకులకు చెల్లించారు. రుణమాఫీ అవుతుందనుకుంటే రైతులు మళ్ళీ అప్పులపాలయ్యారు.రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వేలకు తగ్గించారు..వాయిదాలతో కాలం వెల్లదీస్తున్నారు.



పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారు.నేటికి రైతుభరోసా రైతుల ఖాతాల్లో జమ కాలేదు..రాజ్యాంగం అమలైన రోజు హామీలు అమలు చేస్తామని మాట తప్పి పవిత్రమైన రాజ్యాంగాన్ని,జనవరి 26రోజును అపవిత్రం చేసారు..ఎకరాకు 500 బోనస్ బోగస్ బోగస్ గా మారింది.అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మాట మార్చారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ళ దాన్యానికి సంబందించిన 432 కోట్ల రూపాయల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయి.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాక రైతులు అదికారుల చుట్టూ తిరుగుతున్నారు..రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అదికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రైవేట్ మార్కెట్ లో 3000 రూపాయల వరకు దర ఉన్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి దాన్యాన్ని విక్రయించారు.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ జమచేయకపోవడం దుర్మార్గమైన చర్య..తెలంగాణ మొట్టమొదటి సీఎం కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారు. సమయానికి పెట్టుబడి,కరెంట్,నీళ్ళతో వ్యవసాయం పండగైంది..కాంగ్రేస్ పాలనలో వ్యవసాయం దండగలా మారింది.కాంగ్రేస్ అనాలోచిత నిర్ణయారతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలి.. 2 లక్షల రుణమాఫీ,ఎకరానికి 15 వేల రూపాయల రైతుభరోసా,అన్ని పంటలకు బోనస్,కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలి..స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలి..లేదంటే ప్రజాతిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నాం అట్లాగే మీ బూటకపు 420 హామీలు,బోగస్ గా మారిన బోనస్ లను ప్రజలు గమనిస్తున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది..

# మార్షల్ ఆర్ట్‌తో ఆత్మ రక్షణ, మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నరంపేట పట్టణం లోని ఆదివారం మార్షల్ ఆర్ట్ శోటోకాన్ కరాటే పోటీలను నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించు కోవడంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని మార్షల్ ఆర్ట్ ఒక క్రీడా వంటిదని తమ నుండి మరొకరు నేర్చుకుని విధంగా కృషి చేయాలని అన్నారు. అట్లాగే గెలుపొందిన విజేతలు ఉన్నత స్థాయి పోటీలలో పాల్గొనలాని రన్నరప్స్ గా ఉన్నవాళ్లు మెరుగైన శిక్షణ పొందాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజర్ మాస్టర్ రచ్చ శ్రీనివాస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డినీ శాలువాతో సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి గేమ్‌లో క్రీడాకారిణి యం.రుచిత

**ఆర్థిక సహాయం చేసిన పేరెంట్ కమిటీ సభ్యుడు ముజ్జిగ అనిల్ రావు**





**తొలి సమయం వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశా లకు చెందిన ఎం రుచిత ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది. ఇటీవలే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ గేమ్లు గెలుపొంది. బీహార్ లోని పాట్నాలు పాటలు స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయస్థాయి పెన్సింగ్ గేమ్ ఈనెల 10,11,12,13 తేదీలలో జరగను న్నాయి. ఈ నేపథ్యంలో ములుగురి రుచిత కు బీహార్ లోని పాట్నాకు చేరుకోవడానికి మరియు రోజువారీగా 350 రూపాయల ఖర్చు అవుతుంది.. కాబట్టి ఆ పరిస్థితులను అర్థం చేసుకున్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు అనిల్ రావు తన వంతు సహాయంగా 2100 రూపాయలను ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది... మీలో ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనుకుంటే ఫోన్ పే నంబర్ 8186858813 రుచిత కు ఆర్థిక సాయం చేసి జాతీయస్థాయిలో క్రీడాకారిని ఆదుకోవాలని తొలి సమయం దినపత్రిక కోరుకుంటుంది.

# కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్**

**ఇల్లు లేని పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం**



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి పొనగంటి స్వామి రావు** వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో ఆదివాసీ ల ఆరాధ్య దైవం కొమురం భీమ్ విగ్రహాన్ని ఆదివారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లడుతూ పూర్వం ఆదివాసులు గ్రామాలకు దూరంగా అడవికి పరిమితమై అటవీ ప్రాంతం లో గూడాలలో నివాసం ఉంటూ అడవిలో దొరికే పండ్లు ఫలాలు తింటూ జీవనం గడిపేవాళ్ళని ఆదివాసి జీవన విధానంలో అమరుడు కొమురం భీమ్ నాటి



సమాజంతో పోరాడి జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గొండుల్లో చైతన్యం తీసుకొచ్చి తమ హక్కులకై సమరశీల పోరాటాలు చేసి ఆదివాసి గిరిజన తెగల హక్కుల కొరకై పోరాడాడు అని కొనియాడారు... నర్సంపేట నియోజకవ్గంలోని అర్హులైన ప్రతి ఆదివాసి తెగలకు ఆదివాసీ గోండు లందరికీ ఇదిరమ్మ ఇండ్లతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తాము అని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతి నిధులు, ఆదివాసీ నాయకులు గ్రామస్తులు తదిపరులు పాల్గొన్నారు.


# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల నారక్క పేట గ్రామ వాస్తవ్యులు కొలిపాక వరలక్ష్మి–పైడి యాదవ్ పుత్రిక కావ్య సుధ నూతన వస్త్ర ,ఫల పుష్పము లతో ఒడినింపుట వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**తొలి సమయం చెన్నారావుపేట ప్రతినిధి:**
చెన్నారావుపేట మండలం జోజిపేట నారాయణ తండా కు చెందిన లావుడ్య చందు-కవిత దంపతుల కుమారుడు తరుణ్-వెన్నెల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు మండల నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి ఆలయం పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**తొలి సమయం చెన్నారావుపేట ప్రతినిధి:**
చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో ఆదివారం కంఠ మహేశ్వర స్వామి ఆలయం పూజ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోడ సేవ నాయక్ విగ్రహ శంకుస్థాపన



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి 9**
ఇల్లందు మండలం ధర్మారం తండాలో బోడ సేవ నాయక్ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీలు పాల్గొని విజయవంతం చేశారు. సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సెంట్రల్ కమిటీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బోడ సేవా నాయక్ చేసిన మంచి పనులను గుర్తుగా గ్రామస్తులు గ్రామ పెద్దలతో సహా తన ఐదుగురి కుమారులతో కలిసి అతని విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రనాయక్, ధరావత్ సురేష్ నాయక్, నాయక్ జిల్లా అధ్యక్షులు లావుడియా వెంకటేష్, రమేష్ నాయక్ రవీందర్ నాయక్ సింగర్ రమేష్ నాయక్ భారత స్వామి రాందాస్ నాయక్ జరపల మంగీలాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు రావాలని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆదేశాలు

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 9**
రాయపర్తి మండల కేంద్రంలో ఆకుల సురేందర్ రావు ఇంటికి రాయపర్తి మండల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమావేశ అనంతరం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మరియు ఆకుల సురేందర్రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించినారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ముఖ్య నాయకులు అనుబంధ సంఘ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

స్నాన ఘట్టాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన మంత్రి సీతక్క

వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





**తొలి సమయం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9:**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల ను ఆదివారం దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించిన మంత్రి అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులతో సమావేశమైనారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని డభారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు పూజారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలి

ఎల్.హెచ్.పిఎస్ రాజేష్ నాయక్

**తొలిసమయం భద్రాద్రి కొత్త గూడెం ఫిబ్రవరి 9:**
ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కొఆర్డినేటర్ రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రాంగణంలో విద్యార్థులతో సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 11న సెక్రటేరియట్ లో జరగునున్న ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో ఫిబ్రవరి 15న లంబాడి ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు గతంలో మంజూరు చేసిన నిధులు సరిపోనందున, ఈ సంవత్సరం నిర్వహించబోయే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి, ఆరోజు సెలవు దినంగా ప్రకటించాలన్నారు.? ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 1996 పేసా చట్టం అమలు ప్రకారం - స్థానికంగా గిరిజన అభ్యర్థులతోనే 100% శాతం భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఐటీడీఏ 29 శాఖలలో ప్రభుత్వ శాఖలలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఐటీడీఏ, బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయాలని,ఏజెన్సీ ప్రాంతంలో జోనల్ వ్యవస్థకు సంబంధించి ఇచ్చిన జీఓ నంబర్ 317 రద్దు చేయాలన్నారు గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.మైదాన



పాంతంలో ఎస్టీ (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ఎస్టీ ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలనే తదితర అంశాలపై ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో తీర్మానాన్ని చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య కుమార్. ఎల్హెచ్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మోహన్ నాయక్, విద్యార్థి సంఘ నాయకులు సాయి నాయక్, నాగ, హాతిరాం, ఆదివాసీ నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండి మదర్



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 9**
ఈరోజు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జనగామ జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ నెంబర్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో పార్టీ కోసం మంచిగా పని చేసి పేరు తీసుకురావాలని చెప్పారు. పార్టీకి రావడం అభినందనీయమని పార్టీ పటిష్టతను పెంచడానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

## సమాజాన్ని చైతన్యపరిచేందుకు కృషి చేయాలి



**సిరిసిల్ల, ఫిబ్రవరి 9:** సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు నిత్యం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. సిరిసిల్లకు చెందిన హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆదివారం ఎమ్మెల్యే కాంపు కార్యాల యంలో ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పా టుచేసి 10 సంవత్సరాలు అయిందని, ఈ సుధీర్ఘ ప్రయాణంలో ఎన్నో జీవితాల్లో స్వచ్ఛందంగా వెలుగులు నింపడం అభినందనీయన్నారు. హెల్పింగ్ హార్ట్స్ తమ సేవలను ఇలాగే కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ పున్నం చందర్, హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అల్వాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది దాసరి తిరుమల, మాజీ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101